





# కాంగ్రెస్ కు ఓటు వేసి మళ్లీ మోసపోవద్దు

- మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి.
- 11వ వార్డు లో కొండన్ సావిత్రి సురేందర్ గౌడ్ తరుపున ఇంటింటి ప్రచారం.

మెదక్ ప్రతినిధి, డైలీ రిపోర్ట్

కాంగ్రెస్ కు ఓటేసి మరోసారి మోసపోవద్దని మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం.పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. మెదక్ పట్టణంలోని 11వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి కొండన్ సావిత్రి సురేందర్ గౌడ్ తరుపున శనివారం ఇంటిటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేసిఆర్ సహకారం తో మెదక్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. పట్టణ ప్రజల చిరకాల కోరిక అయిన మెదక్ జిల్లా కేంద్రం ఏర్పాటు చేసి ప్రజల కళ నెరవేర్చామన్నారు.కలెక్టరేట్ ,జిల్లా ఎస్పీ కార్యాలయం, రోడ్ల విస్తరణ తోపాటు ఎన్నో అభివృద్ధి పనులు చేసి పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లామన్నారు.గత ప్రభుత్వం హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్లు చెప్పారు. మిషన్ భగీరథ పథకం త్రాగు నీటి ఎద్దడి పరిష్కారం, పంటల సాగుకు నిరంతరంగా 24 గంటల విద్యుత్ సరఫరా, రైతు బీమా, రైతు బంధు పథకాలను అమలు చేసినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ హామీలు నీటి మూటలు అయ్యాయని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు.ఆసరా పెన్షన్లు , రైతులకు సంపూర్ణ రుణమాఫీ, కల్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం హామీ తుంగలో తొక్కరన్నారు.ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయినా ఇప్పటివరకు ఇటుక తీసి ఇటుక పెర్చలేదన్నారు.ఇది మల్కాజిగిరి కాదని,ఇక్కడ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే చూస్తూ కోరుకునేది లేదన్నారు.నేను టికెట్ ఇచ్చి గెలిపించుకున్న వ్యక్తి నేను ఓటమి చెంది బాధలో వుంటే నన్ను వదిలి అధికార పార్టీలో చేరితే కొండన్ సావిత్రి సురేందర్ గౌడ్ అన్నగారు అధికా పార్టీని వదిలి నాకు అండగా నిలబడటానికి బిఆర్ఎస్ చేరారాన్నారు.కావునా కొండన్ సావిత్రి సురేందర్ గౌడ్ గారిని భారీ మెజారిటీ తో గెలిపించి కాంగ్రెస్ పార్టీ కి బుద్ధి చెప్పాలన్నారు.దొంగ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌ను ప్రజలు మరోసారి నమ్మి మోసపోవద్దన్నారు.11వ వార్డు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలంటే కొండన్ సావిత్రి సురేందర్ గౌడ్ ను గెలిపించుకోవాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ప్రభు రెడ్డి,విష్ణు వర్ధన్ రెడ్డి, అంజాగౌడు,ప్రతాప్ రెడ్డి, మల్లేష్ యాదవ్, చేరణ్ గౌడ్, ప్రభు మరియు అధిక సంఖ్యలో కాలనీ వాసులు పాల్గొన్నారు.





# మోసాల కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి.

## 12వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి అనీస్ ఫాతిమా ఇందాద్ ఆలీకి ఓటువేసి భారీ మెజారిటీ తో గెలిపించాలి

## మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి

మెదక్ ప్రతినిధి, డైలీ రిపోర్ట్

మెదక్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం పట్టణలోని 12వ వార్డులో అభ్యర్థి అనీస్ ఫాతిమా ఇందాద్ ఆలీ తరుపున బిఆర్ఎస్ నాయకులు మరియు కాలనీ వాసులతో కలిసి భారీ ర్యాలీ మరియు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రజలను మోసం చేయడమే ధ్యేయంగా ఆ పార్టీ పనిచేస్తోందని ధ్వజమెత్తారు. పాలనను గాలికొదిలేసి రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని ఆరోపించారు. గతంలో జరిగిన అభివృద్ధి, రెండేళ్లలో జరిగిన అభివృద్ధిని ఆలోచించి ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి అనీస్ ఫాతిమా ఇందాద్ ఆలీని భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఓటర్లను కోరారు.








